


సిటడెల్ వారి...
ప్రేమలో ప్రమాదం
నిర్మాత-దర్శకుడు: జోసఫ్ తలియత్

సాంకేతిక నిపుణులు

ాటలు – పాటలు	:	ముద్దుకృష్ణ
ంగీతం	:	టి. ఆర్. పాపా
కుడు	:	కె. హెచ్. రెడ్డి
ాగ్రహణం	:	బి. బి. లూకస్ L.c. & S.E.
హాయకుడు	:	డి. సామువేల్
ద్రగ్రహణం	:	యస్. విమలన్
హాయకులు	:	యస్. యి. సంపత్‌కుమార్
,,	:	సి. రత్నం
ృత్య దర్శకత్వం	:	యమ్. సుందర్
హాయం	:	ఏ. యల్. విమల
స్	:	తిరువారూర్ యమ్. యస్. దాస్
కూర్పు	:	యమ్. వెళ్లస్వామి
కళ	:	వి. సింగారం
సెట్టింగ్స్	:	సెంగోడన్
దుస్తులు	:	పి. కె. యస్
స్టిల్స్	:	యమ్. యస్. జ్ఞా..
ప్రొడక్షన్ మేనేజర్	:	యస్. ప్రభాకర్

ఎసోసియేట్ దర్శకులు :

కోటిరెడ్డి   పనసైమనయన్

నిర్మాత – దర్శకుడు :

జోసఫ్ తలియత్ J R

కథాసంగ్రహం

మీనాక్షి శాంతయ్యల దాంపత్యానికి ఏకైక పుత్రికారత్నం సుగుణ. శాంతయ్య తనకుమార్తెపేర ఎలక్ట్రిక్ వాషింగ్ లాండ్రీ యంత్రాలు, ఇతర ఎలక్ట్రిక్ యంత్రాల సామానుల వ్యాపారం చేస్తున్నాడు. దానిపేరు సుగుణ అండ్ కంపెనీ.

మీనాక్షికి తనకూతురు సుగుణను తమ్ముడు భాస్కర్‌కిచ్చి పెళ్ళిచేయాలని ఆశ – శాంతయ్యకు తనసోదరి సుందరమ్మ కుమారుడు రాజుతో సుగుణవివాహం జరిపించాలని కోరిక.

సుగుణ అండ్ కంపెనీలో భాస్కర్ మేనేజరు ; రాజు ఎకౌంటెంటు ; ; సేల్స్‌గరల్‌గా డాక్టర్ సంజీవికుమార్తె పనిచేస్తున్నది – ఆమెపేరు మాయ. ఆ కంపెనీలో ప్యాకర్సు ఇద్దరున్నారు. వీరు విచిత్ర సోదరులు అచ్చయ్య – బుచ్చయ్యలు.

ఒకనాడు కంపెనీలో ఒక వాషింగ్ మిషన్ మాయమైంది. పోలీసుకు రిపోర్టు ఇచ్చారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎంక్వయిరీకి వచ్చారు. "ఇదేంకంపెనీ పొద్దున్నకొన్న కొత్తమిషన్ పనిచెయ్యడంలేదు" అని గోలపెడుతూ వచ్చాడు ఒకాయన. ఆ మిషన్‌ను భాస్కర్ అమ్మినట్లు తేలింది. శాంతయ్య భాస్కర్‌ను పనినుం తొలగించాడు. మీనాక్షి భాస్కర్‌ను "వ్యాపారంనిమిత్తం డబ్బు ఇస్తానని, సుగుణ, ఆస్తి ఎప్పటికైనా నీదే" నని సముదాయిస్తుంది

మాయ ఒకరోజున ప్రేమలేఖ ఫైల్లోపెట్టి రాజుకిస్తుంది అతను ఆమె ప్రేమను నిరాకరించాడు. ఆమె కరెంటు పట్టుకో గోలచేస్తూండగా, రాజు ఆమెను రక్షించటానికి పెనుగులాడాడు ఇంతలో సుగుణరాగా "రాజుతనను బలాత్కరించాడ"ని చెబుతుం మాయ. సుగుణ రాజును కఠినంగా మాట్లాడుతుంది.

"మాయను పనినుంచి తీసివెయ్య" మని; లేదా "రాజును ఉద్యోగం మాన్పించ"మని సుగుణ పట్టుబట్టగా శాంతయ్య రాజు మందలిస్తాడు. ఒకరోజు శాంతయ్యకు ఒక పత్రికావార్త కం పడింది. బ్లాక్‌మనీ ఆచూకి ఇచ్చిన ఒకనికి ముప్పదివే బహుమానం ఇచ్చారు అని ఆ వార్త.

శాంతయ్య తన బ్లాక్‌మనీ తీస్తుండగా మాయ చూస్తుం ఆమెను గమనించిన శాంతయ్య "ఎవరికైనా ఈ సంగతి తెలిసిం

గ్రత్త" అని హెచ్చరించాడు. ఇరవై ఐదువేల రూపాయల కు ఇచ్చి ఆమెను బ్యాంకుకువెళ్ళి క్యాషు చేసుకురమ్మని ంపుతాడు. దారిలో రాజూ, శాంతయ్యలు వేరువేరుగా ఆమె ్యాంకుకు వెళ్ళటం గమనించారు.

ఆరోజు రాత్రి మాయ యింటికి రాలేదు. ఆమె తండ్రి ాక్టర్ సంజీవి పోలీసు రిపోర్టుచేస్తూ, రాజుకూ – ఆమెకు మధ్య ొడవ జరిగిందని చెబుతాడు. ఇన్‌స్పెక్టరు సుగుణ అండ్ కంపె ికి వచ్చి "పాతిక వేల రూపాయలు తేబోయిన మాయ కనబడ ండావుంటే– ఊరుకున్నారేమి?" అని ప్రశ్నించాడు. శాంతయ్య రియైన జవాబు చెప్పలేకపోయాడు. రాజు గురించి అడుగగా తను తల్లికి జబ్బుగ వుందని సెలవులో వున్నాడని చెప్పేడు.

నెల్లూరు నుంచి తిరిగి వచ్చిన పార్శిల్ అచ్చయ్య, బుచ్చయ్యలు విప్పగా అందులో మాయ శవం వున్నది. ఆ విచిత్ర సోదరులు అదిరి కేకపెట్టి పోలీసుల చేతుల్లో పడకుండా పరారయ్యారు.

మరి.... మాయను ఖూనీ చేసింది ఎవరు? రాజా? శాంతయ్యా? అచ్చయ్య – బుచ్చయ్యలా?

భాస్కర్ సుగుణను పొందగలుగుతాడా? లేదా?

సుగుణా – రాజుల ప్రేమలో (వచ్చిపడిన) ప్రమాదం ఎలా పరిష్కరించబడింది?

మీ అభిమాన థియేటర్‌లో వెండితెరమీద తప్పక చూడండి.

పాటలు

రచన : పాడినవారు :
ముద్దుకృష్ణ పి. సుశీల, పి. బి. శ్రీనివాస్

రాజు : వలపే కట్టెను కనికట్టు మన
వయసుకు తగినది ఈ జట్టు,
మాటలు తెలిపెను నీ గుట్టు – నా
మనసే నీకు తాకట్టు !

సుగుణ : మోహము గొలిపే ముఖముంది – మంచి
మోజులు కలిగే వయసుంది.
తహతహలాడే మనసుంది – నీ
సహవాసములో సొగసుంది !

రాజు : చెక్కిలి సొగసులు ఒక వంక
చెక్కిన కనుబొమ లిరువంక
నొసలే చక్కని నెలవంక – అహ
వసలేనిది మరి ఏమింక

సుగుణ : నుదుటను రాతా బాగుందా – నేను
నోచిన నోముల ఫలముందా
మనసున కొంచెం చోటుందా – ఈ
మరదలు యిమిడే వీలుందా !

రాజు : లోకం మాటే మరవాలి

సుగుణ : మన మిరువుర మేకం కావాలి

రాజు – సుగుణ : సకలము సుఖమనిపించాలి – ఇక
స్వర్గం భూమికి దించాలి
అహహా హాహా....

రచన : పాడినవా
ముద్దుకృష్ణ పి. సుశీల, బి

చాలు పోపోర నీ కథలు
ఏలను మాటలు ఏల సయ్యాటలు
మాటలు కోటలు దాటేకదా
ఇది నీ పరిపాటేకదా

ప : కోరికలు మీర నిను కోరినది కాదా ఔరా
తీయని తీరులు చూపేవురా – నను
ఊహల వూయల లూపేవురా !
ఈ లీల మోహాలె రేపేవురా, ఔరా
జోడుగ కూడగ వేడుదుర – మరి
ఆడది ఆశలు వీడదుర

స : వాదనలేలా కాదనుటేలా !
ప్రేమను చూపిన చాలునురా ! – ఇక
నామది కోరిక తీరేనుర !
ఈ మీద లోకాలె ఏలేనురా ! ఔరా !

పాడినవారు :
పి. సుశీల

కృష్ణ

నీకైన పైటాడ
నిన్నైగనీ నేనాడ
ఎన్నికైన చెలికాడ
నన్నైగను నావాడ !
మనసులు మాటాడ
మమతలు తూగాడ
కోరిక వెన్నాడ
కూడదు మారాడ !
కన్నులలో నీ జాడ
కదిలెకదా చినవాడ
నేనేను నీ నీడ
నిను నేను విడనాడ !

రచన :
ముద్దు కృష్ణ

పాడినవారు :
పి. సుశీల

వెన్నెలలే చీకటిలో చెదిరి పోయెకదా ఇక
వెలుగులేని జీవితమే వెతల పాలుగా !
హృదయములో ప్రేమకథ పదునుదేరెకదా ! ఇక
తీయనైన బాధ మనసు గాయపరిచెగా !
కన్నులలో అతనిబొమ్మ కరగిపోదుకదా – ఇక
కలలోన కూడ అదే కానుపించుగా !

రచన :
ముద్దుకృష్ణ

పాడినవారు :
పి. బి. శ్రీనివాస్

నమ్మేవారే నమ్మకపోతే
న్యాయం ఏదమ్మా !
వాకిట వెలిగే దీపమె ఆరిన
దారే లేదమ్మా !

ఆటల పాటల ఆడే చెల్లికి
ఆశే లేదమ్మా,
ఇక వేదన కలిగెను
బాధలు మిగిలెను
ఆదర మేదమ్మా,
సోదరి కాదర మేదమ్మా ।
మూగెను మేఘము
రేగెను గాలులు
సాగదు జీవితమే ।
దారి కనరాదు
తీరు కనరాదు
వేరే గతిలేదు ।

రచన :
ముద్దుకృష్ణ

పాడినవారు :
పి. సుశీల, ఎస్. జానకి

లలిత : మాటలు చెప్పి మాయలు చేసీ మచ్చిక చేసేనే ।

రాణి : ఈ మగవారంతా యింతటివారే మాయల వారమ్మా
బలే మాయలవారమ్మా ॥

లలిత : చేరగ తీసీ ఓరగ చూసీ
చెప్పగ సిగ్గానే
అయ్యో చెప్పగ సిగ్గానే ॥

రాణి : ఓహో చేసినదేమో దాచక నాతో
చెప్పవె సిగ్గేలా ।
చెప్పవె సిగ్గేలా ,

లలిత : మెడలో తాళి కడతానంటూ
గొడవ చేశాడే – ఎంతో
గొడవ చేశాడే ।

రాణి : అతను అంతటిమాట అన్నాడంటే
పంతం చెల్లేనే – నీ
పంతం చెల్లేనే ॥

లలిత : చెప్పిన మాటా చెల్లించలేని
చిల్లరి వాడైతే
అల్లరి చిల్లరి వాడైతే ।

రాణి : చడి చప్పుడు లేక చట్టని నువ్వే
తాళిని కట్టెయ్యే ।

నటీ నటులు:

రామకృష్ణ, రాజనాల, చలం, రాజబాబు,
రావికొండలరావు, శ్రీకాంత్, కడలూరి రాజా,
రాజారెడ్డి, ప్రసాద్, కీ. శే. చదలవాడ కుటుంబరావు,
కృష్ణకుమారి, జయంతి, సూర్యకాంతం, వాణిశ్రీ,
కుమారి రాధ, రాధాకుమారి, విజయలలిత,
బేబీ రోహిణి, పండరీబాయి, సుశీల,

(గెస్టు) డాక్టర్ శివరామకృష్ణయ్య ఇతరులు.

నృత్యం : "జ్యోతి"

శ్రీ ఫిలింస్ రిలీజ్

స్టూడియో : సిటెడెల్ స్టూడియోస్ (ప్రై) లిమిటెడ్

"స్వతంత్ర" విజయవాడ-4.